## క్లుప్తంగా

### నేడు చెక్కుల పంపిణీ

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్, ఆర్‌కేపురం డివిజన్ల పరిధిలో మంజూరైన కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం విద్యాశాఖా మంత్రి సబితా రెడ్డి అందజేయనున్నారు. సరూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద సాయంత్రం 5 గంటలకు చెక్కులను పంపిణీ చేస్తారు.

### అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయండి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అధికారులు, కాంట్రాక్టర్లను కోరారు. డివిజన్‌లోని ఎన్‌జీఓఎస్ కాలనీలో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను అధికారులు, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ భవ్యారెడ్డి పాల్గొన్నారు.

### బ్రాహ్మణులకు నిత్యావసరాల పంపిణీ



బ్రాహ్మణులకు సరుకులు అందజేస్తున్న గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కే పురం డివిజన్‌లోని మహాత్మాగాంధీ లా కళాశాలలో దేప ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు అందజేశారు. కళాశాలలో సోమవారం గంగుల జయ మ్మ వర్ధంతి సందర్భంగా దేప ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో మహాత్మాగాంధీ లా కళాశాల సెక్రటరీ గంగుల గోవర్ధన్ రెడ్డి, దేప ఫౌండేషన్ చైర్మన్ దేప భాస్కర్‌రెడ్డిలు బ్రాహ్మణులకు బియ్యం, కూరగాయలు, ఇతర నిత్యావసరాలు అందజేసి వారిని శా లువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గంగు ల విష్ణువర్ధన్‌రెడ్డి కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీత్రయోదశ ఆలయాల సంస్థ ట్రస్టీల ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు

వనస్థలిపురం: వనస్థలిపురం ద్వారకామయినగర్ కాలనీలోని శ్రీ త్రయోదశ ఆలయాల సంస్థ ట్రస్ట్ బోర్డుకు నూతనంగా నియమితులైన సభ్యులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈఓ రవీందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ వారితో ప్రమాణం చేయించారు. ట్రస్టీలుగా నక్క ఉమేష్‌కుమార్ (ఎఫ్‌ఎఫ్‌ఎం), కొత్రపాటి లక్ష్మీపతిరావు, బొందుగుల సరళారెడ్డి, సుదెం శేఖర్ సాగర్, నెల్లికొండ సత్యనారాయణగౌడ్, కామిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, భూక్యా విజయ, అర్చకులు బండారు విజయశంకర్ శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కె.ప్రభులింగం, కార్యదర్శి ఎస్.ప్రవీణ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

### గొరెల్లిలో షార్ట్‌ఫిల్మ్ షూటింగ్



అబ్దుల్లాపూర్‌మెట్: కీర్తిరెడ్డి క్రియేషన్ బ్యానర్‌పై దర్శకుడు రావుల మోహన్‌రెడ్డి నిర్మిస్తున్న కుటుంబ విలువలు చాటిచెప్పే సందేశాత్మక షార్ట్‌ఫిల్మ్ 'వంతు' చిత్ర షూటింగ్ అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గొరెల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో జరిగింది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు రావుల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ చిత్రంలో కేవలం ఒకే పాత్రతో సినిమా మొత్తం ఉంటుందని అలాంటి అద్భుతమైన పాత్రని ప్రముఖ దర్శకుడు పీసీ ఆదిత్య పోషించడం విశేషమన్నారు. తల్లిదండ్రులు పిల్లలు బాగుండాలని తమ జీవితాన్ని త్యాగం చేసి కడుపు కట్టుకొని కూడబెట్టిన ఆస్తులను.. పంచుకోవడంలో తమవంతు ఉందని హక్కుల కోసం కొట్లాడటంతోపాటు అదే తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉన్నప్పుడు కొడుకులు వంతులు పాటిస్తూ తల్లిదండ్రుల జీవితాన్ని దుర్భరంగా మారుస్తూ సమాజంలో జరిగిన వాస్తవ కథ ఆధారంగా ఈ చిత్రం నిర్మిస్తున్నామని తెలిపారు. కుటుంబ విలువలను చాటిచెప్పే విధంగా ఈ చిత్రం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ చిత్రానికి కెమెరామెన్ గా ఆర్పీ మహా ముఖేష్ వ్యవహరిస్తున్నారు. త్వరలో పోస్ట్ ప్రొడక్షన్ పనులను పూర్తిచేసి చిత్రాన్ని విడుదలచేస్తామని మోహన్‌రెడ్డి తెలిపారు.

# నిర్లక్ష్యపు నీడలో జల్‌పల్లి చెరువు

- ఆత్మహత్యలకు, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన వైనం
- పట్టించుకోని అధికారులు
- మండి పడుతున్న ప్రజలు



జాలిని తొలగించడంతో ప్రమాదాలకు నెలవుగా మారిన చెరువు ప్రాంతం

పహాడీషరీఫ్: జల్‌పల్లి పెద్ద చెరువును రూ.9 కోట్ల వ్యయంతో సుందరీకరణ చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా.. మరోవైపు అధికారుల నిర్లక్ష్యం కారణంగా చెరువు పరిసరాలు అపరిశుభ్రత, అసాంఘిక శక్తులకు అడ్డాగా మారుతున్నాయి. ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రకృతి రమణీయతను సంతరించుకున్న ఈ చెరువు పరిసరాలు నిర్వహణ లోపం కారణంగా అందవిహీనంగా మారుతున్నాయి. అధికారులు స్పందించి నిర్వహణ లోపం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

**నిమజ్జనాలు చేసిన వెంటనే స్టాండ్‌లు తీసేయాలి**

వినాయక చవితి సందర్భంగా చెరువులో నిమజ్జనం ప్రక్రియలో భాగంగా విగ్రహాలు కరిగాక వారం రోజుల లోపు ఇనుప స్టాండ్లను బయటికి తీయాల్సి ఉంటుంది. మున్సిపాలిటీ, పోలీస్ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో ఈ చువ్వలలో ఇరుక్కొని గతేడాది శ్రీరాం కాలనీకి చెందిన గోపాల్ అనే యువకుడు మృతి చెందాడు. ఆత్మహత్య చేసుకునేందుకే గోపాల్ దూకినప్పటికీ.. వెంటనే కాపాడేందుకు కానిస్టేబుల్ ప్రయత్నించాడు. ఇనుప చువ్వలలో ఇరుక్కుపోవడంతో బయటికి లాగలేకపోయాడు.

**జాలీ తెరిచిఉంచడంతో ఆత్మహత్యలు**

గతంలో చెరువుకు రక్షణ జాలీ లేని కారణంగా సరదాగా చేపలు పట్టేందుకు వచ్చే వారితో పాటు ఈత కొట్టేందుకు వచ్చే యువత తరచూ చెరువులో పడి ప్రమాద ఘంటికలు మోగుతుండడంతో కట్టపై రక్షణ జాలీ నిర్మించారు. వినాయక చవితి నిమజ్జన సమయంలో మైసమ్మ ఆలయం ఎదుట జాలీ గేట్లను తెరిచి ఉంచుతారు. అనంతరం ఈ గేట్‌ను మూసేయకపోవడంతో ఇక్కడి నుంచి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకునే ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఇదే ప్రాంతంలో లభ్యమయింది. గతేడాది అక్టోబర్ 18న మలక్‌పేటకు చెందిన అబ్దుల్ నవీద్ వ్యక్తి చేపలు పట్టే ప్రాంతంలో బైక్‌ను వదిలేసి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు కుటుంబ సభ్యులకు సెల్ఫీ వీడియో పంపి డ్రామాకు తెరలేపాడు. ఈ ఘటనలో పోలీసులు 24 గంటల పాటు చెరువులో గాలించాల్సిన పరిస్థితి నెలకొంది. వేసవిలో యువత ఈతకొచ్చే అవకాశం ఉన్నందున ఇప్పటికైనా జాలీని మూసివేయాలని ప్రజలు కోరుతున్నారు.

**చీకటి పడితే చాలు**

చెరువు పరిసరాల్లో చీకటిపడితే చాలు అసాంఘిక శక్తులు వాలిపోతున్నాయి. అర్ధరాత్రి చెరువు కట్టతో పాటు చేపలు పట్టే అడ్డాల సమీపంలో మందుబాబులు తిష్ట వేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. 2021 ఆగస్టు 3న చెరువు ఒడ్డున గుర్తు తెలియని యువకుడిని దారుణంగా హత్య చేశారు. ఇప్పటి వరకు ఈ కేసు దర్యాప్తు ఎటూ తేలలేదు. ఎక్కడెక్కడో ఎవరెవరినో హత్య చేసి ఈ పరిసరాలలో మృతదేహాలను పడేసిన ఘటనలెన్నో ఉన్నాయి. నగర శివారుగా ఉన్న ఈ చెరువు పరిసరాలలో నేరాల కట్టడి కోసం, చెరువు పరిసరాలలో పూర్తి స్థాయిలో సీసీ కెమెరాల ఏర్పాటు, పోలీస్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని జల్‌పల్లి వాసులు కోరుతున్నారు.

## కేటీఆర్‌కు ఘన స్వాగతం



మంత్రికి స్వాగతం పలుకుతున్న కామేశ్‌రెడ్డి

మీర్‌పేట: కొంగరకలాన్‌లో ఫాక్స్ కాన్ కంపెనీ భూమిపూజకు హాజరైన ఐటీశాఖా మంత్రి కేటీఆర్‌కు మీర్‌పేట బీఆర్‌ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట బీఆర్‌ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, కార్పొరేటర్లు లావణ్య, బాలమణి, ఇంద్రావత్ రవినాయక్, వేముల నర్సింహ తదితరులు ఉన్నారు.

## నేడు 'సీఎం కప్-23'

కందుకూరు: మండల పరిధిలోని నేదునూరు మోడల్ స్కూల్, మహేశ్వరం మండల కేంద్రంలోని గడికోటలో నిర్వహించనున్న సీఎం కప్-23 క్రీడా పోటీలను మంగళవారం మంత్రి సబితారెడ్డి ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు నేదునూరులో ప్రారంభించిన అనంతరం 10.30గంటలకు గడికోటలో ప్రారంభిస్తారని చెప్పారు.

# నాలుగు రోజులపాటు 'కంటి వెలుగు'

కార్పొరేటర్ రాంచందర్



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాంచందర్, భూపాల్‌రెడ్డి

మీర్‌పేట: తెలంగాణ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మీర్‌పేట కార్పొరేషన్ 43వ డివిజన్ కార్పొరేటర్ గజ్జెల రాంచందర్ తెలిపారు. సోమవారం జిల్లెలగూడ శ్రీసాయినగర్ కాలనీ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్‌రెడ్డితో కలిసి రాంచందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిబిరంలో అన్ని రకాల కంటి పరీక్షలను నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి అద్దాలను పంపిణీ చేస్తారని, నాలుగు రోజుల పాటు శిబిరం కొనసాగుతుందని, స్థానిక డివిజన్ ప్రజలంతా శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్దాల బాలప్ప, నాయకులు వంటేరు నర్సింహారెడ్డి, మామిడి సుదర్శన్‌రెడ్డి, జ్ఞానేశ్వరచారి, బాలాపూర్ యూపీహెచ్‌సీ ఇన్‌చార్జి వైద్యురాలు వైశాలి, సిబ్బంది అజయ్ పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లలతో తల్లి అదృశ్యం



హస్తినాపురం: ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన తల్లి, ఇద్దరు పిల్లలు అదృశ్యమైన ఘటన వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ప్రకాశం జిల్లా కొనకలమెట్ల మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన రాగిని రామ్మూర్తి, రాగిని కల్యాణి దంపతులు తమ పిల్లలు శ్రీరాం, దయానశ్రీతో కలిసి వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీలోఉంటున్నారు. శనివారం కల్యాణి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కంగారుపడ్డ భర్త రామ్మూర్తి తన భార్యాపిల్లల ఆచూకీ కోసం బంధు, మిత్రుల ఇళ్ల వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా బీరప్ప కల్యాణం

ప్రత్యేక పూజలు చేసిన నేతలు



ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్న మేయర్ పారిజాత, కార్పొరేటర్లు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్‌లో సోమవారం బీరప్ప కల్యాణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా రెడ్డి, బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాతారెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ వేర్వేరుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ.. బీరప్ప ఆశీర్వాదంతో ప్రజలు చల్లగా ఉండాలని వేడుకున్నానన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రిని ఘనంగా సన్మానించారు. మేయర్ పారిజాత, అందెల శ్రీరాములు కల్యాణ ఉత్సవాల్లో పాల్గొని ఒగ్గు పూజారుల దీవెనలు తీసుకున్నారు. ఈ ఉత్సవాల్లో కార్పొరేటర్లు భారతమ్మ, రోహిణి, ప్రభాకర్‌రెడ్డి, మనోహర్, సుదర్శన్‌రెడ్డి, సంతోషి, మహేశ్వరి, బాలాపూర్ ఖల్సా సహకార సొసైటీ ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, బీజేపీ కార్పొరేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, మాధవరెడ్డి, మాజీ కౌన్సిలర్ గణేశ్, శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మారెడ్డి, రామిడి రాంరెడ్డి, జైహింద్‌కుమార్, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, ఐలమ్మ, నరహరిగౌడ్, విక్రం, వెంకటేశ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తుల పంపిణీ



స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేసిన సీఐ ఉపేందర్

ఆమనగల్లు: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆమనగల్లు సీఐ ఉపేందర్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని పోలీసు స్టేషన్ ఆవరణలో సోమవారం కోనాపూర్ గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు కంబాలపల్లి రవి సమకూర్చిన స్పోర్ట్స్ డ్రెస్సులను క్రీడాకారులకు సీఐ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు ఎస్ఐ సుందరయ్య, పీఈటీ పాండు, నాయకులు భాస్కర్, కిరణ్‌కుమార్, సాయిరెడ్డి, శివ, మల్లేశ్, కిరణ్, ప్రశాంత్, శివమణి తదితరులు పాల్గొన్నారు. అలాగే కోనాపూర్ సర్పంచ్ కడారి మల్లమ్మయాదయ్య, ఎంపీటీసీ సరిత పంతునాయక్‌లు సమకూర్చిన స్పోర్ట్స్ డ్రెస్సులను జెడ్పీటీసీ అనురాధ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పత్యానాయక్, తల్లోజు రామకృష్ణ, రమేశ్, మల్లేశ్, వస్పుల సాయిలు, చంద్రునాయక్, ఆనంద్, దేవేందర్, రాములు, శ్రీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్‌ను శుభ్రం చేయండి

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్



ఎన్టీఆర్ నగర్ మార్కెట్‌లో పర్యటిస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

హుడాకాంప్లెక్స్: ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా మార్కెట్ అధికారులు, కాంట్రాక్టర్ స్పందించకపోవడం సరికాదని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. సోమవారం ఆయన ఎన్టీఆర్‌నగర్‌లోని కూరగాయల మార్కెట్‌ను ఆర్‌కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు రాములుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూరగాయల వ్యర్థాల నుంచి వచ్చే దుర్వాసన, అంటురోగాలు వ్యాపిస్తున్నా పట్టించుకోరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సదరు కాంట్రాక్టర్ ప్రతీ రోజు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ కన్వీనర్ ధీరజ్‌రెడ్డి, నాయకులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా కాంగ్రెస్



బీమా చెక్కును అందజేస్తున్న రాంరెడ్డి

చైతన్యపురి: ప్రతి కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎల్‌బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. కొన్ని రోజుల క్రితం మృతి చెందిన చంపాపేట డివిజన్‌కు చెందిన కార్యకర్త ఖాజాపాషా కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున రూ.2 లక్షల బీమా చెక్కును ఆయన అందజేశారు. ఇతర పార్టీల్లో కార్యకర్తలను పట్టించుకోని పరిస్థితి ఉండగా.. కాంగ్రెస్ పార్టీ అందుకు భిన్నంగా సభ్యత్వం ఉన్న కార్యకర్త చనిపోతే ఆ కుటుంబాలకు అండగా ఉంటోందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్త ంగా నాలుగు కోట్ల బీమా సొమ్మును పార్టీ అందజేసిందన్నారు. కార్యక్రమంలో చంపాపేట పార్టీ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, నాయకులు మతిన్‌బాయ్, మసూర్‌అలీ, సునీల్, మసూర్, అలీ, కిరణ్, శివ, వెంకటేశ్, యాదగిరి, జంగయ్యగౌడ్, సుజాత పాల్గొన్నారు.

# పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



దళిత బంధు లబ్ధిదారుని మెడికల్ షాపును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హస్తినాపురం: ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం లబ్ధిదారుడు భీమనపల్లి రమేశ్ నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ షాపును సోమవారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆండోజు సత్యంచారి, మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు చింతల రవి, నారగోని శ్రీనివాస్‌యాదవ్, మధు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్

తలకొండపల్లి: గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తానని మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని వెల్జాల్‌లో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ముజీబర్ రహ్మాన్‌తో కలిసి సోమవారం సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మంజూర్ చేసిన రూ.2.50 లక్షల నిధులతో రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎమ్మెల్యే సహకారంతో వెల్జాల్ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శరత్ కుమార్, రైతు కోఆర్డినేటర్ నరేందర్‌గౌడ్, విష్ణువర్ధన్, అంజి, అశోక్, రవి, వెంకటయ్య, సుల్తాన్, వెంకట్‌రెడ్డి, యాదయ్య, శ్రీను, జంగయ్య, అంజిరెడ్డి, బుచ్చయ్య, రహ్మాన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి భారీగా నిధులు



పహాడీషరీఫ్: అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితారెడ్డి

మంత్రి సబితారెడ్డి

పహాడీషరీఫ్: సీఎం కేసీఆర్ కృషితో మహేశ్వరం నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నామని విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీలోని 6, 8, 28 వార్డుల్లో రూ.66.5లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులు, 3వ వార్డులో రూ.62 లక్షల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలోని రెండు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నామన్నారు. తాగునీరు, వీధి దీపాలు, రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు నాలాల అభివృద్ధి, చెరువుల సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, మోడ్రన్ వైకుంఠ ధామాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాది, నాయకులు కైసర్ బామ్, ఇక్బాల్ ఖలీఫా, షర్ఫుద్దీన్, అబ్దుల్ రవూఫ్, షాకీర్, షేక్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థినికి మంత్రి అభినందనలు**

బడంగ్‌పేట్: కార్పొరేషన్ కేంద్రంలోని శ్రీగాయత్రి టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థిని షణ్ముఖ ప్రియ ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించారు. సోమవారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు విచ్చేసిన మంత్రి సబితారెడ్డి ఆమెను అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఆడపిల్లలు చదువులపై దృష్టి సారించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించండి

ఎంపీపీ జ్యోతి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, పీఏసీఎస్ చైర్మన్ తదితరులు

కందుకూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మంద జ్యోతిపాండు సూచించారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ డి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. రైతులు పంటలను కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి లబ్ధి పొందాలన్నారు. పీఏసీఎస్ చైర్మన్ మాట్లాడుతూ.. వరి ధాన్యం క్వింటాళ్ల ఏ గ్రేడ్ రకానికి రూ.2060, సాధారణ రకానికి రూ.2040, మొక్కజొన్న క్వింటాళ్లకు రూ.1962 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో నమూనాను మండల వ్యవసాయాధికారులకు చూపి టోకెన్ తీసుకుని కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ జి.విజేందర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు కృష్ణరాంభూపాల్‌రెడ్డి, డైరెక్టర్లు శేఖర్ రెడ్డి, నర్సింహ, పర్వతాలు, అంజమ్మ, వెంకటేష్, యశోద, జగదీశ్వర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, చంద్రు, ఆనంద్, నాయకులు సదానందం, ఏఈఓ రాజు, సీఈఓ నిమ్మ యాదగిరిరెడ్డి, ఏసీఈఓ రాములు, సిబ్బంది శంకరి పర్వతాలు, కీర్తి, ఆంజనేయులు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, గురువులను గౌరవించాలి

ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి



తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న చిన్నారులు

ఆమనగల్లు: విద్యార్థి దశ నుంచే.. తల్లిదండ్రులు, గురువులను గౌరవించడం నేర్చుకోవాలని ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాములు అన్నారు. ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామ పరిధిలోని అయ్యసాగరం క్షేత్రంలో శృతిలయ కల్చరల్ అకాడమీ, ఐక్యతా ఫౌండేషన్, వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులచే పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్‌రెడ్డి, పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో ఉండటం నేర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదుగుతారని అన్నారు. తల్లిదండ్రులను, గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు నర్సిరెడ్డి, సభ్యులు శంకర్, ఆచార్య రమేశ్ గురూజీ, రామాచారి గురుజీ, శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాస్, మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, ఉపసర్పంచ్ రమేశ్‌గౌడ్, సలహాదారుడు తిరుపతయ్యగౌడ్, ధనలక్ష్మి, కవిత, వెంకటేశ్, సంతోష్, రజిత, పద్మ, కిశోర్, అభినవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**క్రీడలతో ఐక్యత, స్నేహభావం**

తలకొండపల్లి: క్రీడలు ఐకమత్యం, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఖానాపూర్‌లో ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడాపోటీలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వరప్రసాద్‌రెడ్డి హాజరై ఐక్యత ఫౌండేషన్ నిధులచే సమకూర్చిన బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిగా గెలుపొందిన ఖానాపూర్ సూపర్‌లీగ్ కింగ్స్ జట్టుకు రూ.25,000, ద్వితీయ బహుమతిగా గెలుపొందిన ఖానాపూర్ బాయ్స్ జట్టుకు రూ.15,000, తృతీయ బహుమతిగా గెలుపొందిన ఖానాపూర్ న్యూలెజండ్స్ జట్టుకు రూ.5000 అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాఘవేందర్, భరత్, శివ, ఆర్గనైజర్స్, క్రీడాకారులు పాల్గొన్నారు.